విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 6 మార్చి 2025 8 పేజీలు

రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు వైఫల్యం

- ప్రజా సంఘాల పట్ల జెసి, డిఆర్ఓల వైఖరి మంచిది కాదు
- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రవ్యాప్తంగా రైతాంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని రైతుల బాగోగులు వారి కష్టాలను పట్టించుకునే వారే లేకపోవడం చాలా బాధాకరమని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు హేమలత తీవ్రంగా మండిపడ్డారు . బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం

2లో

అనధికార కోతలు....
అన్నదాతకు వాతలు

విశాలాంధ్ర - పలమనేరు:

కొత్త సబ్‌స్టేషన్ ప్రారంభించారు. విద్యుత్ సరఫరా చేశారు. వోల్టేజ్ సమస్యకు చరమగీతం అన్నారు. అన్నదాతల్లో ఆశలు చిగురించాయి.విద్యుత్ సమస్య ఉండదనుకున్నారు. వేసవి సమీపిస్తుంది.సమస్య మొదటికొచ్చింది.ండు నియంత్రికలు ఉండాల్సింది. ఒకటే పెట్టారు.ఇంకొకటి మరిచారు.అధిక ఒత్తిడికి గురవుతోంది.అనధికార కోతలు విధిస్తున్నారు...గంటకోసారి విద్యుత్ నిలిపేస్తున్నారు.పంటలు ఎండుతున్నాయి.రైతులు నష్టపోతున్నారు.ఉన్నతాధికారులు కన్నెత్తి చూడలేదు. పాలకులు పట్టించుకోలేదు....గత సమస్య పునరావృతమవుతోంది.

- నియంత్రిక ఒకటి పెట్టారు
- మరొకటి మరిచారు
- మోటార్ల వద్ద కాపు కాస్తున్న అన్నదాతలు
- గంటకోసారి విద్యుత్ కోత
- వేసవి ప్రారంభం ముందే మొదలైన-కోతలు
- పంటలపై తీవ్ర ప్రభావం
- విద్యుత్ అధికారులపై-రైతుల కన్నెర్ర
- పట్టించుకోని ప్రభుత్వం

2లో

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న బిసి కార్పొరేషన్ రుణాల మంజూరు నోటిఫికేషన్ లో కేటగిరి వారిగా కేటాయించాల్సిన జాబితా తారుమారు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.అసలేం జరిగిందంటే... వెదురుకుప్పం మండలంలో మూడు ఇండియన్ బ్యాంకుల పరిధిలో బిసి,వెనుకబడిన వర్గాల కు సంబంధించి 68 యూనిట్లు కేటాయించిన నోటిఫికేషన్ విడుదలైంది.అందుకోసం మండల వ్యాపితంగా 446 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో భాగంగా బిసి కేటగిరి లో జనాభా దామాషా కింద కేటాయింపులు జరగలేదనేది ప్రధాన ఆరోపణ.ఈ క్రమంలో బిసి ఏ లో 3789 మంది ఉండగా 149 దరఖాస్తులు రాగా 24 రుణాల యూనిట్ లు కేటాయించారు.అలాగే బిసి బి కేటగిరి లో 1103 జనాభాలో 55 మంది దరఖాస్తు చేసుకోగా 13 యూనిట్లు కేటాయించారు.కాగా బిసి డి కేటగిరి లో 3777 మంది జనాభా లో 99 దరఖాస్తులు రాగా కేవలం 8 యూనిట్లు మాత్రమే కేటాయించడం కొసమెరుపు. బిసి ఈ లో 165 జనాభాలో 4 దరఖాస్తులు వస్తే 5 యూనిట్లు కేటాయింపులు చేసినట్లు నోటిఫికేషన్ విడుదలైంది.అంటే మొత్తానికి బిసి కేటగిరి వారిగా కేటాయించిన నోటిఫికేషన్ లో జనాభా దామాషా ప్రాతిపదికన విడుదల కాకుండా

2లో

బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు నోటిఫికేషన్
తారుమారు...?!
- లబోదిబోమంటున్న బాధితులు

Table: Comparison of Total-Population with number of BC-Loans allocated.

Sub-Category	Total Population in each sub-category	Number of applicants	Allocation BC-Corp Loans	Percentage Population with Allocation
BC-A	3789	149	24	0.6%
BC- B	1103	55	13	1.1%
BC-D	3777	99	8	0.2%
BC-E	165	4	5	3%

భూకబ్జాదారుల నుండి ఓటేరు చెరువును కాపాడండి

- ఓటేరు చెరువును పూడ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- భూకబ్జా దార్లకు అమ్ముడు పోయిన రెవెన్యూ అధికారులు
- ఓటేరు చెరువు పరిరక్షణకై పోరాటం కొనసాగిస్తాం: సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి

విశాలాంధ్ర - తిరుపతి : ఓటేరు చెరువును మట్టితో పూచిన భూకబ్జాదారులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వ ర్యంలో ఈరోజు మధ్యాహ్నం 12 గంట లకు ఓటేరు చెరువును భూకబ్జా దారులు అక్రమంగా పూడ్చి వేయడంతో పరిశీలన

2

సాయినగర్ రెసిడెన్షియల్ ఏరియాలో బ్రాందీ షాపులు పెట్టొద్దు

బ్రాందీ షాప్ ఎంతవరకు దశలవారు పోరాటం చేస్తాం:ఏఐఎస్ఎఫ్

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి , రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి

2

అన్నదాతకు వాతలు

(మొదటి పేజీ తరువాయి) వి.కోట,బైరెడ్డిపల్లి మండలాలకు శాశ్వతంగా లో-వోల్టేజ్ సమస్యకు చరమగీతం పాడాలన్న సంకల్పంతో గత ప్రభుత్వం తోటకనుమ గ్రామం వద్ద 132/33 కెవి సబ్స్టేషన్ను నిర్మించింది.ప్రస్తుత పాలకులు ప్రారంభించారు.ఆ సందర్భంగా..132/33 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేసింది మేమే...ప్రారంభించింది మేమే అంటూ పాలకులు ఆడంబరంగా ప్రారంభించారు.సరఫరా మొదలయ్యింది. అన్నదాతల్లో ఆశలు చిగురించాయి.ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యకు అడ్డుకట్టపడిందని సంబరపడ్డారు.మూడు నెలలు విద్యుత్ సరఫరా కొనసాగింది.నాణ్యమైన విద్యుత్ అందింది.ఫిబ్రవరి నెలలో అనధికారిక కోతలు మొదలయ్యాయి.వివరాల్లోకి వెళితే వి.కోట మండలం తోటకనుమ గ్రామం వద్ద 132/33 కెవి సబ్ స్టేషన్ నుండి వి.కోట,బైరెడ్డిపల్లి మండలాలకు విద్యుత్ సరఫరా జరుగుతోంది.సబ్ స్టేషన్లో 31.5 మెగావాట్స్ విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేశారు.సుమారు 24 మెగావాట్ల విద్యుత్ లోడ్ వినియోగించుకోవచ్చు.దీని నుండి వి.కోట మండల పరిధిలోని వి.కోట,పాపేపల్లి మిట్ట, యాలకల్లు,పాముగానిపల్లి తదితర 33/11కెవి సబ్స్టేషన్లకు విద్యుత్ సరఫరా వెళ్తోంది.బైరెడ్డిపల్లి మండల పరిధిలోని కస్తూరి నగరం, బైరెడ్డిపల్లి,తీర్థం,కడపనత్తం తదితర నాలుగు సబ్ స్టేషన్ లకు సరఫరా ఇచ్చారు.దీంతో నియంత్రిక పై అధిక ఒత్తిడి పడుతోంది.7 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా అందించాలి.పగటిపూట నాలుగు గంటలు.రాత్రుల్లో మూడు గంటలు నిర్విరామంగా అందించాలి. అయితే నూతన సబ్ స్టేషన్ ప్రారంభంలో రెండు నెలలపాటు నాణ్యమైన విద్యుత్ రైతులకు అందింది.కోతలు లేకుండా సరఫరా జరిగింది.ప్రస్తుతం ఫిబ్రవరి నుండి అనధికార కోతలు మొదలయ్యాయి.ఒకే నియంత్రిక ఉండడంతో అధిక లోడ్లు పడడంతో బ్రేకర్ పడిపోతోంది.దీంతో విద్యుత్ సిబ్బంది కోతలకు సిద్ధమయ్యారు.రెండు ఫీడర్లకు సరఫరా జరుగుతున్నప్పుడు..ఒక ఫీడర్కు గంట సమయం విద్యుత్ సరఫరా నిలిపేస్తు న్నారు.అనంతరం మరో ఫీడర్ కు విద్యుత్ పునరుద్ధరిస్తున్నారు. దీంతో కోతలు మొదల య్యాయి.పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.ప్రభుత్వం నిర్దేశించిన ఏడు గంటల విద్యుత్ రైతులకు అందడం లేదు.పంటలు ఎండుముఖం పడుతున్నాయి.విద్యుత్ సబ్స్టేషన్లకు రైతులు ఫోన్ చేసి నిలదీసిన సమాధానం దొరకడం లేదు.మెయిన్ లైన్ నిలుపుదల చేశారన్న సమాధానం దొరుకుతోందని రైతులకు చెబుతున్నారు.అనధికార కోతలతో కర్షకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.వేసవి ప్రారంభంలోనే కోతలు మొదలుపెట్టారు.ఇక మార్చి,ఏప్రిల్,మే నెలల్లో పంటలు పరిస్థితి ఏమంటు రైతులు ఆందోళన చెందుతున్నారు.ప్రధానంగా 132/33కెవి సబ్ స్టేషన్ లో 31.5 మెగావాట్ కలిగిన రెండు నియంత్రికలు 132/33 కెవి సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేయాలి. ఎందుకనుగుణంగా 2 ప్లాట్ఫారంలు తయారు చేశారు.అయితే ఒక నియంత్రిక మాత్రమే ఏర్పాటు చేశారు.దీంతో అసలు సమస్య మొదలయ్యింది.విద్యుత్ ఉన్నత అధికారులు సైతం సబ్ స్టేషన్ పై దృష్టి పెట్టడం లేదు.పాలకులు పట్టించుకోలేదు.వేసవిలో పంటల రక్షణ ప్రశ్నార్థకంగా మిగులుతోంది.మంజూరు చేసాం.. ప్రారంభిస్తున్నామన్న పాలకుల మాటలు ఎటుపోయాయంటూ రైతులు నిలదీస్తున్నారు.మరోపక్క తోటకనుమ సబ్ స్టేషన్ నుండి బైరెడ్డిపల్లి,వి.కోట మండల పరిధిలోని సబ్ స్టేషన్ లకు ప్రత్యేకంగా 14 కిలోమీటర్ల లెక్కన 28 కిలోమీటర్ల కొత్త విద్యుత్ లైన్లు లాగాల్సి ఉంది.దానిపై దృష్టి పెట్టడం లేదు.దీంతో లో-వోల్టేజ్ సమస్య ప్రారంభమయ్యింది. నాణ్యమైన విద్యుత్ అందుతుందన్న రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి.పూర్తిస్థాయి నియంత్రికలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పాలకులు తీవ్రంగా వైఫల్యం చెందారని రైతులు మండిపడుతున్నారు. దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉన్నతా ధికారుల సైతం పట్టించుకోవడం లేదు.ఎండలు మండుతున్నాయి.ఉష్ణోగ్రతలు తీవ్రస్థా యిలో పెరుగుతున్నాయి.వేసవి లో విద్యుత్ సమస్య గణనీయంగా ఎదుర్కోవాల్సిన ప్రమాదం పొంచి వుంది.దీన్ని దృష్టిలో పెట్టుకొని ఏపీ ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు తక్షణమే విద్యుత్ నియంత్రిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.అయితే పై అధికారులకు నివేదిక పంపమంటూ కాలయాపన చేస్తున్నారు.ఇకనైనా పాలకులు స్పందించి తోటకనుమ సబ్ స్టేషన్లో మరో 31.5 మెగావాట్ విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేసి వి.కోట,బైరెడ్డిపల్లి మండలాల రైతులకు లో-వోల్టే సమస్య, అనధికార కోతలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని కర్షకులు కోరుతున్నారు.

ప్రభుత్వాలు వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి) దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా వినతి పత్రం కలెక్టర్ లేనందువల్ల డిఆర్ఓకు సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టారని ఆ బడ్జెట్లలో రైతాంగం కోసం సక్రమంగా ప్రవేశపెట్టకుండా రైతుల కడుపులు కొట్టే విధంగా ఉన్నదని వారు ఆవేదన చెందారు. తిరుపతి జిల్లాలో ప్రధానంగా సోమశిల స్వర్ణముఖి కాలువలను పూర్తి చేసి రాపూరు, డక్కిలి, వెంకటగిరి, ఏర్పేడు, శ్రీకాళహస్తి, రేణిగుంట మండలాలకు సాగునీరు త్రాగునీరు అందించి మల్లీమడుగు తొండమనాడు చెరువుకు అనుసంధానం చేయాలని వారు డిమాండ్ చేశారు సోమశిల కాలవను పూర్తి చేసి కళ్యాణ్ డ్యామ్కు అనుసంధానం చేయడం ద్వారా తిరుమల తిరుపతి దాహార్తిని తీర్చుకోవడానికి బాగుంటుందన్నారు రానున్న మామిడి సీజన్లో దృష్టిలో ఉంచుకొని మామిడి రైతులకు బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే చెరుకు రైతులకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించి షుగర్ ఫ్యాక్టరీలను జరిపించాలని వారు డిమాండ్ చేశారు జిల్లాలో పాల ఉత్పత్తిదారులకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతుల తీవ్ర ఆందోళన గురవుతున్నారని తక్షణమే పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు ఏర్పేడు మండలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయకపోవడంతో వేసిన పంట ఏది రాకపోగా రైతుల తీవ్రంగా నష్టపోయారని పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ వ్యవహార శైలి చాలా దారుణంగా ఉందని 10 .45 గంటలకు రైతాంగ సమస్యలపై అర్జీ ఇవ్వడానికి వెళితే జెసి గారు వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నారనే పేరుతో రెండున్నర గంటలసేపు కూర్చోబెట్టి తర్వాత కూడా అర్జీ కూడా తీసుకోకుండా డిఆర్ఓకి ఇచ్చి వెళ్ళమని చెప్పడం ప్రజా సంఘాల పట్ల జాయింట్ కలెక్టర్ కున్న అవగాహన ఏ పార్టీతో అర్థమవుతుందని అన్నారు ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజాసంఘాల నాయకుల పట్ల అనుచితంగా వ్యవహరించిన జెసి పై చర్యలు తీసుకోవాలని అలాగే డిఆర్ఓ రైతు నాయకుల పట్ల దురుసుగా మాట్లాడడం బెదిరించడం లాంటి చర్యలకు పూనుకోవడం అంటే ఈ ఇద్దరు అధికారులు ఎవరికి సేవ చేయడానికి ఉన్నారో అర్థమవుతుందన్నారు అధికార పార్టీ నాయకులు వస్తే హడావుడి చేసే అధికారులు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా సంఘాల నాయకులు పట్ల ఇలా వైఖరి బాగాలేదని వీరు మార్చుకోకపోతే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారి హెచ్చరించారు. డిఆర్ఓ గారు కనీసం అర్జీ ఇస్తున్న నాయకుల ఫోటోలను కూడా తీయకూడదని నియంత్రించడం అంటే కలెక్టర్ కార్యాలయం తన సొంత వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటున్నారా అన్న అనుమానం కలుగుతున్నదని వారు వాపోయారు . ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం నాయకులు కే పద్మనాభరెడ్డి గోవిందస్వామి దాసరి జనార్ధన్ చిన్నం పెంచలయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గంలో ఏం ఎస్ ఏం ఈ పార్కుల ఏర్పాటు కావాలి

జిల్లాలోఉపాధి అవకాశాలు పెంచాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు :జిల్లా లో ఉపాది అవకాశాల కల్పనలో భాగంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అవసరమైన వారిని ఎంపిక చేసి వారికి శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో పరిశ్రమలలో ఉపాధి అవకాశాల పెంపుపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని,పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక పురోభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని, ఈ దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజక వర్గం లో ఏం ఎస్ ఏం ఈ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను సమకూర్చడంలో భాగంగా వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఉపాది అవకాశాల కల్పనకు జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కొరకు భూమి కేటాయింపులు చేసుకున్నవారు పరిశ్రమలను స్థాపించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు రూ. 544 కోట్లతో 59,044 మందికి ఉపాది కల్పించేలా 14,761 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు పోర్టల్ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. సింగల్ డెస్క్ పోర్టల్ కింద 29 జనవరి 2025 నుండి 04 మార్చి 2025 వరకు 78 దరఖాస్తులు స్వీకరించగా 61 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడమైనదని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాది కల్పన కింద రూ. 5 కోట్లతో 151 యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరుచేయడమైనదన్నారు. పి ఎం విశ్వకర్మ యోజన కింద 1,914 మందికి శిక్షణ అందించడమైనదన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎం ఎస్ ఎం ఈ ల ఏర్పాటుకు అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇప్పటి వరకు 45,119 ఎం ఎస్ ఎం ఈ యూనిట్లను సర్వే చేయడం జరిగిందని, ఈ సర్వే ప్రక్రియను 15 మార్చి 2025 లోపు పూర్తి చేయాలన్నారు.గంగ్రాజుపల్లిలో పారిశ్రామిక వాడలో దొంగతనాలు జరుగు తున్నాయని, ఇందుకు చర్యలు చేపట్టాలని పారిశ్రామిక వేత్తలు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా వెంటనే స్పందించిన కలెక్టర్, జిల్లా ఎస్ పి తో ఫోన్ ద్వారా చర్చించి అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మామిడి ప్రాసెసింగ్ యూనిట్లలో కూడా ఉపాది అవకాశాలు కలవని శిక్షణ పొందిన వారికి ఉపాది అవకాశాలు కల్పిస్తున్నామని, జిల్లా పండ్ల సమాఖ్య సభ్యులు బాబీ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావు, ఎల్డీఎం హరీష్, డిపిఓ సుధాకర్ రావు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు మురళి కృష్ణా, మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ ఇస్మాయిల్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తారుమారు...?!

(మొదటి పేజీ తరువాయి)తారుమారు అయిందని బాధితులు వాపోతున్నారు .దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి బిసి డి కేటగిరికి యూనిట్లు పెంపు చెయ్యాలని పలువురు కోరుతున్నారు.ఇదే విషయమై ఎంపిడివో అమరనాధ్ వివరణ కోరగా బిసి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి బిసి డి కి యూనిట్లు తక్కువగా వచ్చాయని పిర్యాదులు అందాయి.దీనిపై బిసి కార్పొరేషన్ ఈడీ కి లేఖ రాసి తదుపరి ఆదేశాల ప్రకారం ముందుకె ళ్తామని వివరించారు.

ఓటేరు చెరువును కాపాడండి

(మొదటి పేజీ తరువాయి) చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి .మురళి మాట్లాడుతూ తిరపతి హైవే ఆనుకుని ఉన్న 376, 77 సర్వే నెంబర్ ఓటేరు చెరువును అర్ధరాత్రిలో భూకబ్జాదారులు 30 టిప్పర్లతో మట్టితోలి పూడ్చివేయడం జరిగిందని, పూడ్చిన వారిపై ఇంతవరకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుపోను, రెవెన్యూ అధికారులకు తెలిసిన వారు నిమ్మక నీరెత్తినట్లు వెవరిస్తున్నారని వాపోయారు. సుమారు 1000 కోట్లకు పైగా విలువ కలిగిన చెరువు భూమిని కాపాడాలని రెండు నెలల క్రితం కలెక్టర్ గారిని కలిసిన పరిరక్షిస్తామని చెప్పినటువంటి రెవెన్యూ అధికారులు ఇప్పుడు దౌర్జన్యంగా భూకబ్జాదారులు చెరువును పూడుస్తూ ఉంటే ఏ మాత్రం చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. ఐదు నెలల క్రితం కుక్షెన్ తో చెరువు నీళ్ల తొలగిస్తే జిల్లా కలెక్టర్ కి తెలిసిన వారిపైన చర్యలు తీసుకోలేదని, చెరువు ఆక్రమ గురికాకుండా చూడాలని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అర్జీ ఇచ్చి తాసిల్దార్ గారికి తెలిపిన ఏమని మాత్రం చర్యలు తీసుకోకపోను ఇప్పుడు దౌర్జన్యంగా చెరువును పూడ్చారని అన్నారు. చెరువును పూడ్చిన వారిపై ఇంతవరకు ఒక్కరి పైన కూడా కేసులు పెట్టలేదని, కమ్యూనిస్టులు చెరువును కాపాడాలని పరిశీలనకు వెళితే లాండ్ ఆర్డర్ అతిక్రమణ చేస్తున్నారని పోలీసులే కమ్యూనిస్టులను హెచ్చరించే పరిస్థితి ఏర్పడిందిని అన్నారు. ఓటేరు చెరువు అనుకొని స్థానిక ఎమ్మెల్యే నాని గారు నివాస గృహం ఉన్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలపారు.దీని వెనుక పెద్ద పెద్ద పలుకుబడిన నాయకులే వేల కోట్ల రూపాయల భూమిని కాచేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. ఓటేరు చెరువు భూమి ప్రభుత్వ చేతిలోనైనా ఉండాలి లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలతో గుడిసెలు వేపించి భూమిని పంచతామనే హెచ్చరించారు. చెరువును కాపాడాలని రేపటినుండి తిరుపతి రూరల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, శ్రీరాములు, విజయ, అలివేలమ్మ, అల్లా బక్షు, రవి, కిషోర్, శ్రీనివాసులు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాందీ షాపులు పెట్టొద్దు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేయదలచిన బ్రాందీ షాపును తక్షణమే నిలుపదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి డిమాండ్ చేశారు .తిరుపతి శ్రీ పద్మావతి బైరాగి పట్టెడ రోడ్డు నుండి అవిలాలకు పోయే దారిలో రెసిడెన్షియల్ ఏరియాలో మధ్య బ్రాందీ షాప్ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బ్రాందీ షాపుకు వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులతో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా శివారెడ్డి , చలపతి మాట్లాడుతూ తిరుపతి రూరల్ సాయి నగర్ గ్రామపంచాయతీ లో తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగులు పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసం ఉంటున్నారని అదే పద్ధతులలో ఓ పక్క 50వేల మంది పైగా అప్పులు తీసుకుంటున్నటువంటి ఇండియన్ బ్యాంకు మరోపక్క 60 పడకల హాస్పిటల్ సుమారు మూడు స్కూల్లు ఇక్కడ నడుపుతున్నాయని ఇలాంటి ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్టడానికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతిని మంజూరు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు మహిళలు రోజు వెయ్యి మంది అప్పులు కోసం ఇదే దారిలో వచ్చి బ్యాంకులో డివైడర్ పైన కూర్చుంటారని ఇక్కడ మద్యం తాగి రోడ్డు మీదనే విచ్చలవిడి గా అసాంఘిక చర్యలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విగాథం కలిగే ప్రమాదం ఉన్నందున ఇక్కడ బ్రాందీ షాపు అనుమతిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎక్స్ఛేంజ్ అధికారులు చెప్పిన చూచిచూన్నట్టు వ్యవహరించడం సరైంది కాదని అందుకోసమే అసలు వారు పోరాటానికి పిలుపునిచ్చామని తెలియజేశారు. రాబోయే కాలంలో ఈ బ్రాందీ షాపుని ఇలానే నడిపితే స్థానిక నివాస ప్రజలను, విద్యార్థులను ఏకం చేసి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు చంద్రనాయక్, మోహన్, ఓం రాజ్, సురేష్, మంజునాథ్, విష్ణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీల చట్టంలోని అసంబద్ధాలను తొలగించాలి: ఎస్టీయు

విశాలాంధ్ర - తిరుపతి : ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా చట్టంలోని అంశాలను పరిశీలించి అభిప్రాయాలను కోరిన నేపథ్యంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎస్టీయుభవన్, తిరుపతి నందు బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ముసాయిదా చట్టంలోని అసం బద్ధాలను తొలగించి అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సమగ్రచట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల్లో రాజకీయ జోక్యం లేకుండా పోరాటాలతో కౌన్సిలింగ్ విధానం మొదటగా టీచర్లకు మాత్రమే అమలు చేసుకున్నామన్నారు. ప్రతియేట కౌన్సిలింగ్ నిర్వహణలో జాప్యం జరుగుతూ బోధనకు ఆటంకంతో పాటు అనేక లోపాలతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నార న్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం బదిలీలపై చట్టం తీసుకురావడం స్వాగతిస్తున్నామన్నారు. బదిలీల చట్టాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్య క్షులు రమేష్ బాబు మాట్లాడుతూ ఏ ఉపాధ్యా యుడు నష్టపోకుండా సీనియారిటీ, స్టేషన్, ప్రిఫరెన్షియల్ కేటగిరీలకు సంబంధించి అందరికీ న్యాయం జరిగేలా అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవా లన్నారు. అదేవిధంగా 117 జీవో రద్దు పేరుతో ప్రాథమిక విద్యారం గాన్ని నిర్వీర్యం చేసే విధంగా పాఠశాలలను రద్దు చేయడం తగద న్నారు. తల్లికి వందనం పేరుతో 15 వేల రూపాయలను ప్రభుత్వ బడుల్లో చదివించే తల్లిదండ్రులకు పరిమితి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జగన్నాథ ం మాట్లాడుతూ బదిలీల్లో చట్టంలోని నిబంధనలను అమలు చేయని పక్షంలో కోర్టు ద్వారా న్యాయం పొందడానికి అవకాశం కల్పిం చాలన్నారు. కోర్టుకు వెళ్లకూడదనే నిబంధన తొలగించాలన్నారు. ప్రభుత్వ బదిలీలకు అవకాశం కల్పించే విధంగా చట్టంలో ఉండే నిబంధనలను తొలగించా లన్నారు. అన్ని రాష్ట్రాల్లో అమలు చేసే విధంగా ప్రాథమిక, ప్రాథమికో న్నత, ఉన్నత పాఠశాలల విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ వాణి సంపాదకవర్గ సభ్యుడు గురుప్రసాద్ మాట్లాడుతూ సమాం తరం గా తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశ ంలో జిల్లా మహిళాకన్వీనర్ రేణుకాదేవి,రాష్ట్ర కౌన్సిలర్ రామాంజనే యులు డివిజన్ కన్వీనర్స్ వాసు, సురేష్ జిల్లా నాయకులు దేవేంద్ర, శ్రీనివాసులు సురేష్, మురళీకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్లలో మెరుగైన వసతులు కల్పించండి

- అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలో పిపిసి మెడికల్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో గత పాలకులలో కంపెనీలతో టయప్ పెట్టుకొని మెడిసిన్ కొనుగోలులో అవకతవకలు జరిగాయని, అర్బన్ హెల్త్ సెంటర్లలో సరైన వసతులు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వీటిపై దృష్టి పెట్టి మెరుగైన వసతులు కల్పించాలని అసెంబ్లీ సమావేశా లలో సభాపతిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు. అసెంబ్లీ సమా వేశాలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లలో గత వైసిపి పాలనలో అవసరం లేని మెడిసిన్‌లను అధిక సంఖ్య లో కొనుగోలు చేశారని, అవసరం ఉన్న మెడిసిన్‌లను కొనుగోలు చేయకపోవడంతో, అవ సరం లేని మెడిసిన్‌లు కాలపరిమితి ముగిసి బయట పడేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అలాగే అవసరం ఉన్న మెడిసిన్‌లను కొనుగోలు చేయక పోవడం వలన రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై డాక్టర్‌లతో సమావేశం నిర్వహించామని, వారికి మందుల కొనుగోలుపై ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని తెలియజేశారు. అలాగే పిపిసిలలో రోగుల పరీక్షలకు సరైన మందులు గాని, యంత్ర పరికరాలు బిపి ఆపరేషన్ మెషిన్‌లు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ల పరిస్థితిపై పునః సమీక్షించి, వాటికి కావలసిన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల కోరారు.

పన్ను బాకీదారులపై కొరడా ఝుళిపించిన కమిషనర్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని బడాబాబులు వ్యాపారవేత్తలు రాజకీ య నాయకులు మున్సిపల్ పన్నులు చెల్లించకపో వడంతో పెద్ద మొత్తంలో మున్సిపాలిటీకి పన్నులు బాకీ కావడంతో వారిపై బుధవారం రోజునమున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి కొరడా ఝులిపించడం జరిగింది. వారి వారి వ్యాపార సముదాయాల్లో మున్సిపాలిటీకి సంబంధించిన నీటి కుళాయిలు తొలగించడంతోపాటు పలు ఇండ్లకు బీగాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మార్చి నెల ఆర్థిక సంవత్సరం కావడంతో పన్నులు అధిక వసూలు చేయవలసి ఉంటుందన్నారు .అందులో భాగంగా పట్టణంలో చాలామంది అధిక మొత్తంలో బాకీలు పెట్ట డం జరిగిందన్నారు. దీనివలన పట్టణ అభివృద్ధి చేయడానికి కావలసిన వసతు లకు నిధులు కొరత ఏర్పడుతుందన్నారు. ఈ నిధుల కొరత సమకూర్చుకోవడం కోసం ఈ దినం మా సిబ్బందితో కలిసి పన్నులు వసూలు చేయడం జరిగింద న్నారు. అందులో పెద్ద మొత్తంలో బాకీ ఉన్న వారి పై చర్యలు చేపట్టామన్నారు పెద్ద మొత్తంలో బాకీ ఉన్నవారు వారం రోజులు లోపల పన్నులు చెల్లించితే సరే లేకపోతే వారి ఇండ్లను వ్యాపార సముదా యాలను సీజ్ చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికైనా పట్టణవాసులు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించగలరని కోరుచున్నామన్నారు.

సర్టిఫికెట్లు వెరిఫికేషన్‌కు హాజరుకండి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలానికి కేటాయించిన సబ్సిడీ లోన్లు పొందేందుకు 07/03/25 వ తేదీన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు హాజరుకావాలని ఇన్చార్జ్ ఎంపిడిఓ శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. చంద్రగిరి మండలానికి కేటాయించిన బిసి, కాపు, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మిన్, క్షత్రియ కార్పొరేషన్లకు సంబంధించిన సబ్సిడీ లోన్లు మంజూరు చేయుటకు ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారిని బ్యాంకు వారి తో కలిపి జాయింట్ వెరిఫికేషన్ జరు గుతుందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులందరూ 07.03.25 వ తేది శుక్రవారం చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయము నందు ఉదయం 10 గంటలకు జరుగు వెరిఫికేషన్‌కు కులం, ఆదాయం, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

క్రూరత్వం ఎక్కువైన జగనన్న ఆలోచనలు

-తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఆలోచనల్లో క్రూరత్వం ఎక్కువ అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభ చట్టాల ప్రకారం ప్రతిపక్ష హోదాకు సంబంధించిన నియమ నిబంధనలను అనుసరించి జగన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా పొందే అర్హత లేదని స్పష్టంగా చెప్పినా వినక అనవసర రాద్ధాంతం చేస్తున్న జగనన్నకు పులివెందుల ఎమ్మెల్యే పదవే ఎక్కువ అని ఎద్దేవా చేశారు. అత్యంత బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడుకి ఉద్దేశిస్తూ జగన్ రెడ్డి తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, నిందారోపణలతో లేఖ రాయడం జగన్ యొక్క అహంకార పూరితమైన ధోరణిని తెలియజేస్తున్నదని ఆరోపించారు. భారత రాజ్యాంగం నిర్దేశించిన చట్టాలకు వ్యతిరేకంగా గత ఐదేళ్ళు అరాచక పరిపాలన అందించి నరకం అంటే ఎలా ఉంటుందో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి ప్రత్యక్షంగా రుచి చూపించిన జగన్ రెడ్డి తన రాజ్యాంగాన్ని తానే సృష్టించుకునే స్థాయికి దిగజారుతున్నాడని ఎద్దేవా చేశారు. అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే అచ్చం జగన్ లాగే ఉంటుందని, జగన్ మానసిక తీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కలవకపోవడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీకి రాకపోవడం సహజం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్

విశాలాంధ్ర - తిరుపతి : విద్యార్థులకు స్పోర్ట్స్ నందు మంచి అవకా శాలు ఉన్నాయని, కావున వీటిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ఎదగాలని కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్యారమ్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ రెఫరీ పానెల్ కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్, డాక్టర్ సాజిద ఆహ్వానం మేరకు మల్టీ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం నందు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అప్స్మా), ఆర్కే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ తరపున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భ ంగా 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్ 2024 -25 గురించి పిల్లల్ని ఉద్దేశించి జలీల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భవిష్యత్తు ప్రణాళికలు, స్పోర్ట్స్ నందు పిల్లలకు గల అవకా శాల గురించి తెలియజేశారు. భవిష్యత్తులో స్కూల్ తరపునుంచి కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తామని, తన ప్రణాళికలో భాగంగా తెలిజేశారు. ఆర్కే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్.తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల నందు ఆసక్తి కనబర్చి, క్రీడలలో మంచి ప్రతిభ కనబరిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి, అనగని రెడ్డప్ప, రవిచంద్ర బాబు పాల్గొన్నారు.

వెండి చీరలో శ్రీ రాజ రాజేశ్వరి అమ్మ వారు



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సత్రపు వీధిలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి అమ్మవారు వెండి చీరలో భక్తులకు దర్శనమిచ్చారు గణపతి పూజ, దుర్గ త్రిశతి, హోమం , పూర్ణాహుతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు అమ్మవారిని దర్శించి పూజ కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

పోలీస్‌స్టేషన్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-సత్యవేడు: పోలీస్ స్టేషన్లోని వివిధ విభాగాల నిర్వహణపై స్థానిక పోలీస్ అధికారులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ నెల 8న మహిళా దినోత్సవం పురస్కరించుకొని సత్యవేడు పోలీస్‌స్టేషన్లో అధికారులు శ్రీవిద్య హైస్కూల్కు చెందిన పలువురు విద్యార్థులకు ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ స్టేషన్ నిర్వహణ, విధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలకు భద్రతాపరంగా ఏ సమస్య వచ్చిన నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు: పట్టణంలోని త్యాగరాజావీదిలోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. దాతలుగా మన్నారపు ఉష, దేగ సుబ్రయ, ఐదు వేల రూపాయలు అందించారు. కార్యక్రమానికి డాక్టర్ రోహిణమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణు వందన, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తనూజ కార్యదర్శి అనిత, సభ్యులు స్నేహలత, లక్ష్మీ రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, కోడిపర్తి శ్రీధర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు: పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో వేదాంతం విజయసారధి మహాలక్ష్మి జ్ఞాపకార్థం వారి పెళ్లి రోజు సందర్భంగా వారి మనుమడు వేదాంతం విష్ణువర్ధన్ సహకారంతో 50మంది నిరుపేద మహిళలకు చీరలు, వెజిటబుల్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రఘునాథ చక్రవర్తి రాధా దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ వాళ్ళ నాన్నమ్మ తాతయ్య జ్ఞాపకార్థం మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్ (నావ), పిల్లిల్ల శ్రీనివాసులు, వాచ్ షాప్ రాము, శ్యామ్, కోట వెంకటేశ్వర్లు, గోల్డ్ షాప్ మల్లికార్జున, తూపిలి యశ్వంత్, డిష్ నాగరాజు, సంచు మని ప్రసాద్, కృష్ణారెడ్డి, విజయ్ శ్రావణ్, నాగేంద్ర నయమద్దుల తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణకు రికార్డుల పరిశీలన



విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు మండలం పెద్దఈటిపాకం, కొల్లడం గ్రామాల్లో భూసేకరణకు సంబంధించిన బుధవారం రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించారు. ఆర్డీవో కిరణ్మయి ఆధ్వర్యంలో స్థానిక ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ రాజశేఖర్ పర్యవేక్షణలో నాయుడుపేట, ఓజిలి తహశీల్దార్‌లు రాజేంద్ర, పద్మావతి బృందం రికార్డులు పరిశీలించారు. తొలి విడతగా పెద్దఈటిపాకం గ్రామంలో 160, 182, 183, 184, 186, 187 తదితర సర్వే నెంబర్లలోని 17ఎకరాల 44 సెంట్ల భూమికి సంబంధించిన రైతుల రికార్డులను పరిశీలించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగలు, వన్ బి తదితర భూ రికార్డులను పరిశీలించడంతోపాటు నమోదు చేసిన బోర్లు,చెట్లు వివరాలను రికార్డ ప్రకారం పరిశీలన చేశారు. అయితే రెవిన్యూ అధికారులు భూ అవార్డుకు సంబంధించి రైతుల నుంచి సంతకాలు తీసుకోవడం పట్ల రెవెన్యూ అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ పరిహారం తేల్చకనే బ్యాంక్ అకౌంట్ నెంబర్లను తీసుకోవ డంలో ఆంతర్యం ఏమిటని మహిళ బాధిత రైతు పారిజాతం ప్రశ్నించారు. భూ పరిహారం నిర్ధారించిన తర్వాతే రైతు నుంచి సంతకాలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరారు. దీనిపై స్థానిక తహశీల్దార్ రాజశేఖర్‌కు బాధిత రైతు పారిజాతంకు వాగ్వాదం జరిగింది. అకౌంట్ నెంబర్ తీసుకున్నంత మాత్రాన పరిహారం చెల్లించడం జరగదని, దీనిపై అపోహలు వీడాలని ఈ సందర్భంగా తహశీల్దార్ రాజశేఖర్ రైతులకు సూచించారు. ఇదే తరహాలో కొల్లడం గ్రామంలో మూడు ఎకరాల 80 సెంట్లకు సంబంధించి ముగ్గురు రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలు రికార్డులను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఈ గ్రామసభలో ఏవో రవికుమార్, ఆర్డీఓ డీటీ రమాదేవి, అర్చన, మండల సర్వేయర్ చంద్రశేఖర్, సచివాలయ సర్వేయర్లు చెంచు బాబు, ప్రసూన, షణ్ముగం, వీఆర్వోలు వినోద్ కుమార్, రమేష్, విక్రాంత్, నాగరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల చెక్కులు అందజేత

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు ప్రధాన మంత్రి అనా సుచిత్ జాతీయ అభ్యుదయ యువజన పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు చేశారు. రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వెలుగు ఏపీఎం కృష్ణప్ప ఏర్పాటు చేయడంతో ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ ముఖ్య అతిథులుగా పాల్గొని మండలంలోని గుడిసబండ పంచాయతీ గూడూరు పల్లి గ్రామంకు సంబంధించిన వినాయక సంఘం జి రమాదేవికి అగ్రికల్చర్ నర్సరీ పెట్టుకోవడానికి రెండు లక్షల 50 వేల రూపాయలు చెక్కును ఇవ్వడం జరిగింది అదేవిధంగా భీమ్ గాని పల్లి పంచాయతీ బోడి నాయన పల్లి గ్రామానికి సంబంధించిన ధనలక్ష్మి సంఘం జై భారతి కి సెంట్రింగ్ యూనిట్ పెట్టుకోవడానికి లక్ష రూపాయలు చెక్కును అందించడం జరిగింది మంగళం పంచాయతీ భువనేశ్వరి సంఘం లోని రాధమ్మ అనే సభ్యురాలకు ట్రాక్టర్ రోటవేటర్ పెట్టుకోవడానికి లక్ష రూపాయలు చెక్కును ఇవ్వడం జరిగింది ఇందులోని ప్రతి యూనిట్ కి ఎస్సీ కార్పొరేషన్ కింద 50 వేల రూపాయలు సబ్సిడీ అందుతుందన్నారు ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ కులాల మహిళల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్పొరేషన్ రుణాలను సబ్సిడీతో అందిస్తుందన్నారు వారంతా వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది తిరిగి రుణాలను బ్యాంకులకు చెల్లించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు నూరు మహమ్మద్ వసంత వివో లు నాగవేణి శ్రీనివాసులు రాధా పాల్గొన్నారు.

ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చౌడేపల్లి: ఏపీ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ ప్రతాపరెడ్డి బుధవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల లద్దిగం, ఉన్నత పాఠశాల పుదీపట్ల, అంగన్వాడి పాఠశాలలను పరిశీలించారు. మధ్యాహ్నం భోజన గదిని, పరిసరాల పరిశుభ్రతను గమనించారు. మధ్యాహ్న భోజనంను రుచి చూశారు. విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం మెనూ గురించి, మధ్యాహ్నం భోజన క్వాలిటీ గురించి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. పిల్లల రోల్, హాజరును పరిశీలించారు.

పందెం రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని పుదిపట్ల పంచా యతీ తిరుమణి పల్లి గ్రామంలో కోడి పందెం రాయుళ్లను అరెస్ట్ చేసిన ట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముందస్తుగా అందిన సమాచారం మేరకు తిరుమణ పల్లి గ్రామ శివారులోని ఉత్తరాన దోసెలకుంట చెరువు గట్టున చింత చెట్టు కింద కోడిపందెం ఆడు తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వారి వద్దనుంచి రెండు పందెం కోళ్లను, రెండు కోడి కత్తులను, నగదు రూ.8250 స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ కేసు నమోదు.. నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని గండ్రజుపల్లి పారిశ్రామిక వాడలో జరిగిన పలు చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. నమోదైన కేసులకు సంబంధించిన నిందితులను అరెస్ట్ చేసినట్లు బుధవారం సీఐ ప్రసాద్ తెలిపారు. చోరీకి గురైన వస్తువులను రికవరీ చేసినట్లు ఆయన మీడియాకు వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

విశాలాంధ్ర - తడ: మండలంలోని అపాచీ ఏపీఐఐసీ సెజ్ వద్ద కొండూరు చెరువులో అనుమానాస్పద స్థితిలో యువతి మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించడంతో తడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపడుతున్నారు. స్థానిక ఎస్ఐ సమాచారం మేరకు అపాచీ పరిశ్రమ సమీపంలోని అశోక్ లేలాండ్ పరిశ్రమ ఎదురుగా గల చెరువులో సుమారు 30 ఏళ్ళ వయస్సు గల గుర్తుతెలియని యువతి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండటంతో మూడు నాలుగు రోజుల క్రితం మృతి చెంది వుండవచ్చని ఆ యువతి మోచేతిపై ఇర్ఫాన్ అనిత అని పచ్చబొట్టు వుందని మృతదేహం సమీపంలో ఒరిస్సాకు చెందిన క్యారీ బ్యాగు, బట్టలు, షూస్, చేతి గాజులు పడి ఉన్నాయని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని సమీపంలోని పరిశ్రమలలో, హాస్టల్లలో విచారణ చేస్తున్నామని తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ చెంచు బాబు మాంబట్టు సమీపంలోని చెరువు వద్ద మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు సమీపంలోని పరిశ్రమలు, హాస్టల్లో విచారణ చేపట్టి త్వరితగతిన ఈ కేసును ఛేదించాలని పోలీసులను ఆదేశించారు. ఈయన వెంట సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ తడ ఎస్ఐ కొండప్ప నాయుడు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - చిత్తూరు: జాతీయ లోక్ అదాలత్‌ను ఈనెల ఎనిమిదో తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భీమారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర న్యాయ సేవ అధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ సుప్రీం కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ నెల 8 న శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, రాజి మార్గం లో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయము, ధనము ఆదా అవుతుందని తెలిపారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని దాని పై అపీల్ ఉండదన్నారు. లోక్ అదాలత్ లో అన్ని రకాల రాజి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు, మోటార్ వాహనాల కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ కేసులు, మొదలగు కేసులను రాజి చేసుకోవచ్చు అన్నారు. కక్షదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ నెల 8న నిర్వహించే లోక్ అదాలత్‌లో న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, రెవెన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్ కంపెనీలు, భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని విజయవంతంగా నిర్వహించి, జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

చదువుకున్న ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

- పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - పాకాల: చంద్రగిరి నియోజకవర్గంలో చదువుకున్న ప్రతి ఒక్క మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పాకాల మండలంలోని వల్లివేడు, ఈ పాలగుట్టపల్లి, పేరసానిపల్లి పంచాయతీలలోని మహిళలతో సుధారెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అనేక రుణాలు అందజేస్తున్నాయని వీటి గురించి మహిళలు తెలుసుకోవాలన్నారు. మహిళలలో అవగాహన కల్పించడం కోసమే తాను నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు.పాకాల మండలంలో మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. చదువుకున్న యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీల లోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొని, పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు, చంద్రగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సావిత్రి, మాజీ ఎంపీపీ చాముండేశ్వరి, స్థానిక టిడిపినాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్‌గా సుభాషిణి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లె సర్పంచ్ బి.సు భాషిణికి జాతీయస్థాయి శక్తి పంచాయత్ నేత్రి అభియాన్ పురస్కారం లభించింది. జిల్లా పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవ సదస్సుకు ఎంపిక చేశారు. ఇం దులో భాగంగా చెర్లోపల్లె పంచాయతీలో పలు అభివృద్ధి పనులతో పాటు అదనపు ఆదాయాన్ని ఏర్పాటు చేసినందుకు ఈ పురస్కారం లభించింది. ఢిల్లీలో నిర్వహించిన జాతీయ మహిళాదినోత్సవ సదస్సులో కేంద్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతులమీదుగా ఆమె పురస్కారాన్ని అందుకున్నారు.అవార్డు అందుకున్న సర్పంచి సుభాషిణికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

పర్యవేక్షించిన అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కొరకు అనేక శిక్షణ కార్యక్రమాలు చేపడుతుంది. అందులో భాగంగా తిరుపతి జిల్లాలో ఉన్న పరిశ్రమలు, మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సంకల్ప పథకంలో భాగంగా ఏపీ ఎస్ఎస్డిసి వారి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో స్కిల్ కమిటీ ఏర్పాటు చేసి, వారి సూచనలు సలహాలు ప్రకారము, ప్రణాళిక తయారుచేసి జిల్లాలో నిరంతరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్కిల్ కమిటీ కన్వీనర్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు అన్నారు. ఏపీ ఎస్ఎస్డిసి ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న ఉచిత శిక్షణ కార్యక్రమాలను ముఖ్యంగా తిరుపతి మహిళా ప్రాంగణం జరుగుతున్న అసిస్టెంట్ బ్యూటీ తెరపిస్టు ఫ్యాబ్రిక్ కట్టరు, జనరల్ డ్యూటీ నర్సింగ్ అసిస్టెంట్స్, కోర్సుల్లో ఉన్న 90 మందిని మూడు క్లాసు రూమ్ లో కలిసి వారితో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, ఎల్డిఎం. విశ్వనాథ్ రెడ్డి, ఉపాధి కల్పనాధికారి, వెంకటరమణ, డిఎస్డిఓ శ్లోకనాథం, డిఎం,వర్షిని, ఏడి ఎస్డిఓ, మురళిలు కలిసి పర్యవేక్షించారు. జన శిక్షణ సంస్థానం, తిరుపతి ద్వారా జరుగుతున్నటువంటి టైలరింగ్, బ్యూటీషను, టెక్స్టైల్ ప్రింటింగ్, బ్యూటీ తెరపిస్టు, అసిస్టెంట్ డ్రెస్ మేకరు, క్లాత్ పెయింటింగ్ తదితర కోర్సులలో 100 మంది శిక్షణను పరిశీలించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు క్వాలిటీ శిక్షణ ఉపాధి అవకాశాలు కావలసినటువంటి మెలకువలను అలాగే రుణ సౌకర్యం గురించి ఉపాధి అవకాశాల గురించి తెలియజేశారు. అలాగే ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు డిఆర్డిఏ ద్వారా వివిధ సంక్షేమ పథకాల్లో రుణ సౌకర్యం స్వయం ఉపాధి కావాల్సిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఎస్వీ యూనివర్సిటీ రుస తిరుపతి కేంద్రంలో డ్రోన్ టెక్నాలజీ అసెంబ్లింగ్, పైలెట్ కి సంబంధించి కోర్సు 20 మందికి శిక్షణను పరిశీలించి అడ్వాన్స్ ట్రైనింగ్ మీద తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. న్యాక్ తిరుపతి శిక్షణ కేంద్రంలో, అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ సంబంధించి 20 మంది శిక్షణ పొందుతున్నటువంటి వారితో, పరిశీలించి, శిక్షణ మీద అభిప్రాయాలు, తగు సూచనలు, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉపాధి అవకాశాలు సర్వే డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అలాగే ప్రైవేటు ఇండస్ట్రీస్ లో ఉన్న అవకాశాల గురించి తెలియజేశారు. జనశిక్షణ సంస్థానం నారావారిపల్లెలో శిక్షణ కేంద్రంలో 60మందికి టైలరింగ్, టెక్స్టైల్ ప్రింటింగ్ సంబంధించి శిక్షణ జరుగుతుంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని డిపిఓ, స్పెషలాఫీసర్ నారావారిపల్లె సుశీల దేవి, విసిట్ చేసి తగు సూచనలు సలహాలు అలాగే శిక్షణ జరుగుతున్నటువంటి వారి దగ్గర నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగినది. జన శిక్షణ సంస్థానం, నారాయణవనం శిక్షణ కేంద్రంలో అసిస్టెంట్ హ్యాండ్ ఎంబ్రాయిడరీ, అసిస్టెంట్ టెక్స్టైల్ ప్రింటర్ రెండు కోర్సుల్లో 40మంది శిక్షణ పొందుతున్న వారికి డిఎస్డిఓ, ఏపీఎస్ఎస్డిసి సిబ్బంది పర్యవేక్షించి క్వాలిటీ నైపుణ్య శిక్షణ గురించి అలాగే ఉపాధి అవకాశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాలన్నీ సంకల్ప పథకంలో భాగంగా ఏపీ ఎస్ఎస్డిసి ఆధ్వర్యంలో 270 మందికి గత నెల ఫిబ్రవరి 7తేదీ నుంచి శిక్షణలు ప్రారంభమై ఏప్రిల్ మొదటి వారానికి, అలాగే ఏప్రిల్ చివరివారానికి పూర్తవుతాయని రానున్న రోజుల్లో మరింత మంది యువతకు అడ్వాన్స్డ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తిరుపతి జిల్లా ఆర్ డిఎస్డిఓ. లోకనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ కమిటీ మెంబర్స్ విశ్వనాథ్ రెడ్డి, ఎల్డిఎం, వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి డిపిఓ సుశీల దేవి, డిఎస్డిఓ, ఆర్. లోకనాథం, మహిళా ప్రాంగణం డిఎం వర్షిని, డైరెక్టర్ మోహన్, శిక్షణ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్లకు శిక్షణ

విశాలాంధ్ర - పలమనేరు: పట్టణం నందు మెప్మా ఆధ్వర్యంలో వరుణ్ ఐటీ కాలేజ్ నందు సర్వీస్ ప్రొవైడర్లకు శిక్షణ శిబిరాన్ని పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి బుధవారం ప్రారంభించారని మున్సిపల్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఏసీ చెడిపోయినా, గీజర్ మొరాయించినా, కార్పెంటర్లు తో పనిబడిన పట్టణ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వాటి రిపేరు చేయించుకోవడానికి పట్టణ వాసులు నానా తంటాలు పడుతూ మెకానికల్ కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టే వారన్నారు. ప్రజలు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని వారికి ఉపయోగపడే రీతిలో సేవలు అందించడానికి ఇంటి వద్దకే రిపేరు చేసే కార్మికులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. సేవ చేసే కార్మికులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ మహోత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అదేవిధంగా పట్టణముల్లో సిటీ లైవ్లి వుడ్ కేంద్రాలను ఏర్పాటుచేసి పలు విభాగాలుకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం ఎంపికైన వారికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కాలం అనంతరం వారు ప్రజల ఇళ్ల వద్దకే 30 రకాల సేవలు అందించడానికి సర్వీస్ ప్రొవైడర్లు వెళ్లి సేవలం దిస్తారన్నారు. ఇలా చేయడం వలన ప్రొవైడర్లకు నెలకు 20,000 నుండి 30 వేల రూపాయల వరకు ఆదాయం చేకూరుతుందన్నారు. ఎలక్ట్రికల్, కార్పెంటర్, శానిటరీ, ప్లంబింగ్, ఏసీ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్, బ్యూటిషన్, ఇలాంటి వాటిపై సేవలందిస్తారని తెలిపారు. అన్ని రకాల సేవలు అందించడానికి కొత్తగా అందుబాటులోకి రావడానికి ప్రయత్నించామన్నారు. దాని కోసం హోమ్ ట్రయాంగిల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజలకు సేవలు అందించడానికి శిక్షణ తర్వాత అందుబాటులోకి వస్తాయని గుర్తు చేశారు. ఈ యాప్ నందు సర్వీస్ ప్రొవైడర్ల ఫోన్ నెంబర్ వారి చిరునామాతో సహా అందులో పొందుపరుస్తామని తెలిపారు. ఆ వివరాలు అందరికీ తెలిసేలాగా సెల్లార్ పాయింట్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పై సేవలు అవసరమైన వారు సెల్లార్ పాయింట్ నెంబర్కు ప్రజలు అవసరాన్ని బట్టి వారి ఇంటి వద్దకే సంబంధిత నిపుణులు పంపిస్తారని తెలిపారు. మెప్మా ద్వారా ప్రభుత్వమే ఆయా సేవలకు ధర నిర్ణయిస్తారని, సేవలందించే ప్రొవైడర్లకు టీ షర్టు తో పాటు, గుర్తింపు కార్డు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, సీఎంఎం. బాబా, మెప్మా సిఓలు, ఆర్పీలు, ట్రైనింగ్ కోఆర్డినేటర్ వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలు సద్వినియోగం చేసుకోండి: ఎంపిడీవో

విశాలాంధ్ర - దొరవారిసత్రం: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గోవర్ధన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కెనరాబ్యాంక్, ఆంధ్రప్రగతి బ్యాంక్లో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తుదారులకు సూచించారు. శుక్రవారం ఉదయం 10గంటలు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అవ్వచారికోన లోయలో దూకిన గుర్తు తెలియని వ్యక్తి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమల నడక మార్గంలోని ఉదయం 9 గంటల ప్రాంతంలో అవ్వచారి కోన లోయ లోకి గుర్తు తెలియని వ్యక్తి దూకినట్లు సమాచారం వచ్చింది సమాచారం మేరకు టీటీడీ విజిలెన్స్ అటవీ శాఖ అగ్నిమాపక పోలీస్ యంత్రాంగం అందరూ లోయలో 300 మీటర్ల వరకు రెస్క్యూ బృందంతో దిగారు దూకినట్లు ఎటువంటి మనిషి ఆనవాలు లేవు సిసి కెమెరాల దృశ్యాలను పరిశీలించి తదుపరి చర్యలు కూడా చేపడతామని టిటిడి విజిలెన్స్ అధికారి శైలేంద్ర టూ టౌన్ సిఐ శ్రీరాములు తెలిపారు.

పేరెంట్స్, టీచర్స్ సమావేశం

విశాలాంధ్ర - పుత్తూరు: విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసికట్టుగా కృషి చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులు రెగ్యులర్ గా కళాశాలకు వచ్చి హాజరు శాతం 75శాతం ఉంటేనే పరీక్షలకు అనుమతించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల హాజరు శాతం 75శాతం ఉంటేనే ప్రభుత్వం కూడా ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తుందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. కళాశాలలో ఉన్నటువంటి మౌలిక సౌకర్యాలను గురించి తెలియజేస్తూ అన్ని రకాల సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలు కళాశాలలో ఉన్నాయని, అనుభవం, ఉన్నత విద్యార్హతలు కలిగినటువంటి అధ్యాపకులు పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నారని కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల లో ఏమైనా లోటుపాట్లు ఉంటే తెలుపమని, వాటిని సరి చేసుకుంటామని అన్నారు. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల మరింతగా అభివృద్ధి చెందడానికి పలు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వి. వీరయ్య, డాక్టర్ పి.సుజనా టి.నరసింహులు, డాక్టర్ ఆర్బి వాణిశ్రీ, డాక్టర్ పూజారి వెంకటేశన్, అర్జా నాగేశ్వర్ రావు,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలి

- టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి నంది సర్కిల్లో నందీశ్వర ఆటో స్టాండ్ను రెండవ పట్టణ సీఐ వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే పడిన తర్వాత టౌన్లోకి యాత్రికులు రావాలంటే కష్టంగా ఉండడంవల్ల ఈ ఆటో స్టాండ్ ప్రారంభించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించే విధంగా దేవస్థానానికి వచ్చేటువంటి యాత్రికులకు అనుకూలమైనటువంటి చార్జీలను తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు ప్రతి ఒక్క డ్రైవర్ కలిగి ఉండాలనీ సూచించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమనిధిని ఏర్పాటు చేయాలని, సబ్సిడీలతో బ్యాంకు రుణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివ, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్ల గోపి, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వైయస్ మనీ, మురళి వీధి విక్రయదారుల జిల్లా అధ్యక్షుడు జనార్దన్, లాజర్ భాష, నందీశ్వర ఆటో యూనియన్ నాయకులు పాండు, గణేష్ మనోహర్, పుట్టయ్య, చిరు, జ్ఞానయ్య, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో ఓపెన్ హౌస్ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో ఓపెన్ హౌస్ వేడులను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించే వినూత్న కార్యక్రమాలలో ఈ ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్ ఒకటి. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు జరిగిన బోధన, బోధనేతర కార్యక్రమాలను వీడియో ప్రజంటేషన్ ద్వారా ఉపాధ్యాయులు విచ్చేసిన తల్లిదండ్రులకు వివరించారు. తరువాత తల్లిదండ్రులు వారి సలహాలను, సూచనలను అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. తల్లిదండ్రులకు నిర్వహించిన ట్రెజర్ హంట్ గేమ్ అందరినీ ఆనందింపజేసి, ఆకర్షితులను చేసింది. పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ విద్యార్థులను చదువులో మాత్రమే కాకుండా అన్నివిధాలుగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా అభివృద్ధి చెందడానికి స్టార్ కిడ్స్ నందు మాంటిస్సోరి పద్ధతిని అనుసరిస్తూ యాక్టివిటీలతో బోధన జరుగుతుందని, దీని ద్వారా విద్యార్థులు వారి మేథస్సును పెంపొందింప చేసుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు విద్యార్థులకు నైతిక విలువలను నేర్పిస్తున్నప్పటికీ, పోన్లను ఎక్కువ సమయం పిల్లలు వినియోగించడం వలన కలిగే నష్టాలను తెలుపుతూ, పిల్లలకు వాటిని దూరం చేయమనే ఒక మంచి సందేశాన్ని అందించారు. ఎజిఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులలో నిర్వహించిన ఎక్స్పో చాలా అద్భుతంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు కల్పన, వాసంతి ఉపాధ్యాయినిలు తనుశ్రీ, లీలమ్మ, అనూష, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వాల్ట్ స్పీయర్ కంపెనీతో మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల కుప్పం వాల్ట్ స్పీయర్ యాజమాన్యంతో యం ఓ యూ కుదుర్చుకొంటున్నట్లు కళాశాల కరెస్పాండ్ రవీంద్ర బాబు తెలిపారు. ఎంఓయు వలన కళాశాల లో చదువు తున్న విద్యార్థులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ప్రాజెక్టులు తయారు చేయండం సహకారం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం రాజేంద్ర రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

సెరికల్చర్ రైతులకు ప్రోత్సాహం అందించి ఆదుకోవాలి

పట్టు రైతుల సమస్యలపై శాసన సభలో గళం వినిపించిన ఎమ్మెల్యే అమర్‌నాథ్

విశాలాంధ్ర - పలమనేరు: సెరికల్చర్ రైతుల కు ప్రోత్సాహాన్ని ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఆయన సిరి కాదు పట్టు రైతుల సమస్యలపై శాసనసభలో తన గళం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014 నుంచి 2019 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం పట్టు రైతులను అన్ని విధాలా ప్రోత్సహించి ఆదుకుందన్నారు. అప్పట్లో షెడ్లు, యంత్రాలు, ఎరువులు, పురుగుల మందులను సబ్సిడీ ధరలకు అందించడమే గాక పండించిన గూళ్లకు ప్రోత్సాహంగా ఇన్సెంటివ్ ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టు రైతులను అన్ని విధాల విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్న తరుణంలో పట్టు రైతులకు పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ ను మంజూరు చేయించాలని ఆ రైతాంగం తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

ట్రాక్టర్ స్కూటర్ ఢీ విద్యార్థి మృతి

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు చెన్నై జాతీయ రహదారి పిల్లారి పట్టు గ్రామ సమీపంలో వందన వైన్స్ వద్ద, బుధవారం ఉదయం 8 గంటల 45 నిమిషాలకు ట్రాక్టర్ ఢీకొని విద్యార్థి మృతి చెందాడు. మృతి చెందిన విద్యార్థి నేషనూరు పంచాయతీ గట్టు గ్రామం రవితేజ (రవి శేఖర్) 17 గా గుర్తించారు. వేద వ్యాస ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సం వత్సరం చదువుతున్నట్లు సమాచారం. ద్విచక్ర వాహనంపై ఒకే కుటుం బానికి చెందిన అన్నదమ్ములు ఇరువురు వేద వ్యాస కాలేజీకి వస్తుండగా సమీపంలో ట్రాక్టర్ అతివేగంతో వచ్చి విద్యార్థులని ఢీకొనడంతో రవి శేఖర్ అలియాస్ తేజ అక్కడి కక్కడే మృతి చెందాడు అన్న ముని కుమార్ మెరుగైన వైద్యం కోసం తిరుపతి రూయ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటన చోటు చేసుకుంది. రవి అన్న మునికుమార్ తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన క్షతగాత్రుని స్థానికులు పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రోడ్డు ప్రమాద ఘటనపై పుత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పదవి విరమణ మహోత్సవం

విశాలాంధ్ర - చౌడేపల్లి: చౌడేపల్లి స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో బుధవారం అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం పోస్టల్ డిపార్ట్మెంట్ నందు 40 సంవత్సరాలుగా సుదీర్ఘంగా ఉత్తమ అవార్డు ఉత్తమ గ్రహీత మండలంలోని పోస్టల్ డిపార్ట్మెంట్ ఎంతో మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి చౌడేపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి పోస్టల్ కృష్ణమూర్తి అంటే తెలియని వారే లేరు తక్కువ జీతమైన సెంట్రల్ గవర్నమెంట్ డిపార్ట్మెంట్లో పనిచేయడం ఎంతో ఆనందకరమని ఎన్ని అవకాశాలు వచ్చినా వదలకుండా పోస్టర్ డిపార్ట్మెంట్ కి అంకితమైన వ్యక్తి కృష్ణమూర్తి కొనియాడారు ముఖ్యఅతిథిగా జిల్లా సూపర్డెంట్ లక్ష్మీ నాయక ఏపీవో గణేష్ మండల నాయకులు జడ్పిటిసి దామోదర్ రాజు వైఎస్ఆర్ సీపీ నాయకులు పెద్దిరెడ్డి అంజి బాబు యువ నాయకుడు కళ్యాణ్ భరత్ నరసింహ యాదవ్ పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మండల ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కి కృతజ్ఞతలు: ఢిల్లీ బాబు రెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఆర్కెవిబి పేటలో యువత నిర్మిస్తున్న ఆర్చ్ ను తొలగించాలని మా ఊరి సర్పంచ్ నోటీసు ద్వారా పేర్కొన్నారు. సూచనతో కలెక్టర్‌ని కలువగా తనకున్నటువంటి విచక్షణ అధికారాలతో ఆర్చ్ కట్టమని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలిచ్చి ,అప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేసి ఎంపీడీఓ, పంచాయతీ సెక్రటరీకి తెలియ చేసారు. ఎటువంటి సమస్య వున్నా తనకు తెలియచేయాలని కోరారు. సందర్భంగా యువత చేస్తున్న సేవను అభినందించారు.

సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ చేతులు మీదుగా జనరల్ సర్జరీ మాస్టర్ పట్టా పొందిన డాక్టర్ శర్మిష్ఠారాయ్

విశాలాంధ్ర - చంద్రగిరి: డిల్లీ యూనివర్సిటీ కి చెందిన మౌలానా ఆజాద్ మెడికల్ కళా శాలలో బుధవారం సాయంత్రం జరిగిన కాన్వొకేషన్ పంపిణీ కార్యక్రమం లో తిరు పతికి చెందిన డాక్టర్. డొక్కా శర్మిష్ఠారాయ్, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ చేతులు మీదుగా పట్టా అందుకోవడం జరిగింది. 2020 వ సంవ త్సరంలో జరిగిన పిజీ మెడికల్ నీట్ పరీక్ష లో రాష్ట్ర స్థాయిలో 108వ ర్యాంక్ సాధించి, డిల్లీ యూనివర్సిటీ లో జనరల్ సర్జరీ లో సీటు పొందడం జరిగింది. ప్రస్తుతం జనరల్ సర్జరీ ప్రదమ శ్రేణిలో లో ఉత్తీర్ణత సాధించి బుధవారం పట్టా పొందడం జరిగింది. వీరి తండ్రి డొక్కా చినగంగయ్య చంద్రగిరి మండలంలో వెలు గు ప్రాజెక్ట్ లో ఏపియం గాను, తల్లి యస్వీ యూనివర్సిటీలో జూనియర్ అసి స్టెంట్‌గా పనిచేస్తున్నారు. భవిష్యత్ లో సూప ర్ స్పెషా లిటీ చేసి, పేదరోగులకు సేవ చేయాలన్నది తన ఆకాంక్ష అని తెలిపారు.

ఈ-పంట నమోదు తనిఖీ

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలం లో వ్యవసాయ సిబ్బంది చేస్తున్నటు వంటి ఈ - పంట నమోదు ప్రక్రియను తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు మండలంలోని కె.వడ్డేపల్లి గ్రామ రెవెన్యూలో చేసిన ఈ-పంట నమోదు ను పరిశీలించారు. కె.వడ్డేపల్లి పంచాయతీ 659 సర్వేలో నాటిన వరి పంటను పరిశీలించారు.వీఏఏ కౌశిక్, వీఆర్ఓ కృష్ణ పిళ్ళై, లక్ష్మి, వానాద్రి, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 300రోజులు పని కల్పించాలి

- కలెక్టరేట్ ఎదుట నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు: ఉపాధి కూలీలకు 300 రోజులు పని కల్పించాలని కాదు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం బికేఎంయు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా కార్యదర్శి కే రామమూర్తి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరానికి 300 రోజులు పని దినాలు కల్పించి, ఇప్పుడున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా రోజువారి కూలీ 700 రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయం ఎదుట ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు లో భాగంగానే నిరసన కార్యక్రమం జరిగింది ఉపాధి కూలీలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటినుండి చాలా జిల్లాల్లో పనులు చూపించలేక వారి కుటుంబ పోషణాల కోసం వందలాదిమంది ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, ఆ వలసలను ఆపాలంటే సంవత్సరంలో 300 రోజులు పని కల్పించాలని ఆయన అన్నారు, ఉపాధి హామీ పనులు చేసే చోట ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల మజ్జిగ ఏర్పాటు చేసి, షెల్టర్లు వేయాలని, అంతేకాకుండా ఉపాధి కూలీలు పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని, పని అడిగిన ప్రతి ఒక్కరికి పని చూపించాలని, పని చూపించలేని ఎడల అర్ధకూలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఆయాను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు, తక్షణమే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల ను కలుపుకొని దశలవారీగా ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పార్టీ నాయకులు కే.మణి, పి.రఘుతో పాటు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రామమూర్తి వెంకటేష్, నాగమ్మలు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు కావాలి

జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో ఉపాది అవకాశాల కల్పనలో భాగంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అవసరమైన వారిని ఎంపిక చేసి వారికి శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో పరిశ్రమలలో ఉపాధి అవకాశాల పెంపుపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని,పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక పురోభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని, ఈ దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజక వర్గం లో ఏం ఎస్ ఏం ఈ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను సమకూర్చడంలో భాగంగా వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఉపాది అవకాశాల కల్పనకు జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కొరకు భూమి కేటాయింపులు చేసుకున్నవారు పరిశ్రమలను స్థాపించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మామిడి ప్రాసెసింగ్ యూనిట్లలో కూడా ఉపాది అవకాశాలు కలవని శిక్షణ పొందిన వారికి ఉపాది అవకాశాలు కల్పిసున్నామని, జిల్లా పండ్ల సమాఖ్య సభ్యులు బాబీ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావు, ఎల్డీఎం హరీష్, డిపిఓ సుధాకర్ రావు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు మురళి కృష్ణా, మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ ఇస్మాయిల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాసుదేవ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు: వడమలపేట మం డలం పూడి గ్రామం నందు తిరుమన్యం వైఎస్ఆర్సిపి నాయకులు మదన్మోహన్ రెడ్డి చిన్నాన్న వాసుదేవ రెడ్డి ఈరోజు ఆకస్మి కంగా మృతి చెందడంతో ఈరోజు పూడి గ్రామం నందు అతని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించినా మాజీ మంత్రి రోజా సోదరులు వై కుమారస్వామి రెడ్డి.ఈ సందర్భంగా వడమాల పేట పార్టీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయకులు యాదవేంద్ర రెడ్డి, సర్పంచ్ కుసుమ రెడ్డి మదన్మోహన్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు స్కూళ్లలో తనిఖీలు చేసిన రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ జయ్ ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ఫుడ్ కమిషనర్ విజయ్ ప్రతాప్ రెడ్డి శనివారం రోజున పట్టణంలోని పలు పాఠశాలల్లో అంగనవాడి సెంటర్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అంగన్వాడి స్కూల్ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అందువలన రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పర్యటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలాగా చర్యలు చేపడుతున్నామన్నారు విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థుల ఇష్టం ప్రకారం వారు కోరే మెనూని తయారు చేయించడం జరుగుతుందన్నారు విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుతున్నామన్నారు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లేకుండా భోజనం వడ్డిస్తే అటువంటి వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - పలమనేరు: మండలం లోని భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ డాక్టర్ వి.విజయ ప్రకాష్ నాయుడు, ఎంఈఓ బాల సుందరం భవిత కేంద్రంను బుధవారం పరిశీలించారు. పిల్లల యొక్క హాజరు, రికారులను పరిశీలించి తగిన సూచనలు సలహాలను ఇవ్వడం జరిగినది. పిల్లలతో సంభాషించి వారి యొక్క అభివృద్ధిని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి లు మంగేశ్వరి, మురళి పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ సన్నిధిలో ఏపీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్

విశాలాంధ్ర - చౌడేపల్లి: రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి బుధవారం చౌడేపల్లి బోయకొండ గంగమ్మను దర్శించుకున్నారు. మండలంలో వివిధ పాఠశాలలను తనిఖీ చేసిన అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఏకాంబరం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించి తీర్థప్రసాదాలను అందించారు.

గుడిమాన్యం.. గోవిందా!

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: మండలంలోని శేషాద్రి స్వామి గుడి మాన్యం ఉందా? లేదా? ఉంటే ఎక్కడ ఉంది? అనే ప్రశ్నలు మండల ప్రజల్లో సందేహంగానే మిగిలిపోతున్నాయి. అనేక సంవత్సరాలకు పూర్వం శేష సాయి సమేత వెంకటేశ్వర స్వామి కొలువున్న ఈ గుడిని ఈమధ్య కొన్ని ఏళ్లపాటు మండల కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిత్య కల్యాణాలు, పౌర్ణమినాడు పూజలు జరిగేవి. ఆయన అనారోగ్యం కారణం చేత ఆయన కుమారుడు ధనుంజయ గౌడ్, అనిల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ గుడి శిథిలావస్థకు దగ్గరలో ఉన్నది. పెద్ద రామే గౌడు, రామే గౌడ్, దొడ్డే గౌడు, బైరెడ్డి, రఘువే గౌడ్ వంటివాళ్లచే పూజింపబడ్డ ఈ గుడి మాన్యం ఏమైందో ఎవరికీ తెలియదు. గుడి ఉన్న తర్వాత ఎంతో కొంత మాన్యం ఉండడం ఆనవాయితీ. ఈ గుడి మాన్యాన్ని గుర్తించి పూర్వవైభవం తెస్తే గ్రామం పాడిపంటలతో చల్లగా ఉంటుందని మండల ప్రజలు చెబుతున్నారు. ఈ గుడి దగ్గరలో నాగదేవతల విగ్రహాలకు మొక్కితే శుభాలు జరుగుతాయని ప్రగాఢ నమ్మకం ఉన్నది. ఈ విగ్రహాల చుట్టూ పిచ్చి మొక్కలు మొలిసాయి భక్తులు కలిసికట్టుగా గుడి పరిసరాలను శుభ్రపరచడంలో సహకరించాలని ధనుంజయ గౌడు తెలుపుతున్నారు.

శ్రీ గాయత్రీలో ఏఆర్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణం లోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆగ్మెంటెడ్ రియాలిటీ వర్చువల్ రియాలిటీ ల్యాబ్ ని డెల్టా జనరల్ మేనేజర్ ఇంద్రాణి ,మేనేజింగ్ డైరెక్టర్ రాజు మరియు కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి అకడమిక్ డీన్ శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఆర్ ల్యాబ్ లో విద్యార్థులకి గణితం, సైన్స్ లకు హోలో క్యూబ్స్ ద్వారా కష్టమైన అంశాలు ఆసక్తి కరంగా , సులభంగా నేర్చుకునే అవకాశం ఉంది.ప్రస్తుతం ఉన్న ఆర్టిఫిషియ ఎల్ ఇంటెలిజెన్స్ యుగంలో విద్యార్థులకు టెక్నాలజీ పరమైన బోధన ఎంత అవసరం అని, అందుకే శ్రీ గాయత్రి స్కూల్ లో ఈ ఏ ఆర్ ల్యాబ్ నీ ప్రారంభించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమము లో డెల్టా ప్రతినిధిలు ఆంజనేయులు, ఇమ్రాన్ ఉపాధ్యాయులు రఫీ, మస్తాన్ బీ, సుప్రజ, హరిత, శిరీష, నసీర, విద్యార్థులు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంక్ మాజీ ఉద్యోగి మృతి

- నివాళులర్పించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర -కుప్పం: మండలంలోని కెంచ ౕనబళ్ళ పంచాయతీకి చెందిన డీసీసీ బ్యాంకు మాజీ ఉద్యోగి సుబ్రమణ్యం అనారోగ్యంతో బుధవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల టీడీపీ అధ్యక్షులు ఆనంద రెడ్డి ఆ గ్రామానికి చేరుకుని సుబ్రమణ్యం మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి, మునస్వామి, సీతాపతి, చిన్నికృష్ణ, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి టొయోట లెజెండర్ ఎంటీ విడుదల

విశాలాంధ్ర - తిరుపతి: అధిక పనితీరు, సాహసోపేతమైన, స్టైలిష్ ఎస్ యువి లకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చటానికి, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) టొయోటా లెజెండర్ 4-4 మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ (ఎంటీ) వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా థ్రిల్ కోరుకునే డ్రైవింగ్ ప్రేమికుల కోసం రూపొందించబడిన ఈ కొత్త వేరియంట్, శక్తి, లగ్జరీ మరియు అత్యాధునిక సాంకేతికత పరిపూర్ణ సమ్మేళనాన్ని అందిస్తుందన్నారు. లెజెండర్, 2021లో అధునాతన 4-4 సామర్థ్యాలతో భారతదేశంలోకి అడుగుపెట్టింది. లెజెండర్ 4 - 4 ఎంటీలో 2.8ఎల్ డీజిల్ ఇంజిన్ ఉంది, ఇది 204 పిఎస్ పవర్, 420ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుందని, 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది, టొయోటా అధునాతన 4 - 4 టెక్నాలజీ డ్రైవర్లకు విభిన్న ఆఫ్-రోడ్ ఎస్కేప్‌లకు ఆదర్శవంతమైన సహచరుడిగా చేస్తుందని తెలిపారు. లెజెండర్ 4-4 ఎంటీ కోసం బుకింగ్‌లు ఇప్పుడు తెరిచి ఉన్నాయి. కస్టమర్లు తమ సమీప టొయోటా డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు, టొయోటా భారత్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు అని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రంగాపురం అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈపై అవగాహన

విశాలాంధ్ర - పలమనేరు: పట్టణంలోని రంగాపురం అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈపై అవ గాహన సదస్సు నిర్వహించామని అంగన్వాడి వర్కర్ చిలకమ్మ బుధవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు మేరకు ప్రతి నెల 5వ తేదీన ఈ క్రమము తప్పకుండా ఈసీసీఈపై పిల్లల తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈసీసీఈ అంటే ఎర్లీ, చైల్డ్, వుడ్ కేర్, అండ్ ఎడ్యుకేషన్ అని అంటారు. పిల్లలు మూడు సంవత్సరాలు వయసు నిండిన తర్వాత అంగన్వాడి కేంద్రంలో జాయినింగ్ అవుతారని ఐదు సంవత్సరాల వరకు అంటే రెండు సంవ త్సరాలు పాటు అంగన్వాడి కేంద్రంలో విద్యాభ్యాసం, శారీరిక అభివృద్ధి, మేధో అభివృద్ధి, పూర్వపు గణిత అభివృద్ధి, సామాజిక అభివృద్ధి,పై విద్యార్థులు ఎంతవరకు అభివృద్దయ్యారనే అంచనా వేసి పిపి 1, పిపి 2, గ్రేడింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈసిసిఈ సదస్సుకు పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులను హాజరపరిచి వారి ఎదుట అట్టలపై తయారుచేసిన అం కెలు, ఆంగ్ల అక్షరాలు, భాష, వస్తువులు, పాటలు తదితర వాటిని పిల్లల ద్వారానే గుర్తించి, స్వయాన పిల్లల చేత చెప్పించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. అలా చేయడం వలన పిల్లలు ధైర్యంగా జంకుడు లేకుండా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని ఐదు సంవత్సరాల తర్వాత ఒక టవ తరగతికి వెళ్ళితే అక్కడ కూడా పిల్లలు తడబడకుండా అనర్గళముగా చదువుపై ఉత్సాహం చూపుతారు అన్నారు. అప్పుడు పిల్లల తల్లిదండ్రులు కూడా బిడ్డపై చాలా శ్రద్ధగా చదు వుకుంటాడనే నమ్మకం కలుగుతుందన్నారు. ఇటువంటి ఈసీసీఈ కార్యక్రమాన్ని భారతదేశంలో 2020 సంవత్స రములో నిపున్, (ప్రమద్) అనే సంస్థ ఏర్పాటు చేసిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం ద్వా రా పిల్లలు జ్ఞానోదయాన్ని అంచనా వేయగలుగుతామని, ఏ రం గాల్లో పిల్లలు ఎంతవరకు అవగాహన పెంచుకున్నారో అంచనా వేసి నిర్ణయించడానికి అవకా శం ఉందన్నారు. అంగన్వాడి కేంద్రం తర్వాత ఒక సంవత్సరం అనేది బాలవాడిగా పిలవబ డుతుందని అది మన రాష్ట్రంలో లేదు కాబట్టి దానికి బదులు గవర్నమెంట్ హై స్కూల్స్ లో ఒకటవ తరగతి నందు విద్య ప్రవేశమనే ప్రోగ్రాం జరుగుతుందన్నారు.

పేరుకే కార్పొరేషన్ రుణాల మేళా

- ఉన్నోళ్లకే కార్పొరేషన్ లోన్లు.
- బ్యాంకు లావాదేవీలు, సివిల్ స్కోర్ ఉన్నోళ్లకి రుణం మంజూరు.

విశాలాంధ్ర -గుడిపాల: గుడిపాల మండల యం.పి.డి.ఓ కార్యాలయం నందు బీసీ, కాపు సంక్షేమ అభివృద్ధి సంస్థల మండల పరిధిలో గల బీసీ ఆర్యవైశ్య కాపు కార్పొ రేషన్ల ద్వారా గుడిపాల మండలం లోని నిరు ద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల మంజూరు కొరకు బీసీ కార్పొరేషన్ వారి సూచనల మేరకు 5 వ తేదీ దరఖాస్తుదారులకు సంబంధిత బ్యాంకుల వారిచే ఇంటర్వ్యూలో వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 39 దరఖాస్తులుకు గాను 35 ఇంటర్వ్యూలకు హాజ రైనారు. నలుగురు హాజరు కాలేక పోయా రు. ఇందులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలు సంబంధిత పత్రాలు సమర్పించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో, స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఉన్నోళ్లకీ రుణాలు అధికార నాయకులు ఎంపిక చేసిన వారికీ రుణాలు మంజూరు, మరోవైపు బ్యాం కు నుంచి సిబిల్ స్కోర్ మరియు లావాదేవీలు ఉన్నవారికే రుణ సహాయం అందుతుంది. నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేది ఎప్పుడు? ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్పొరేషన్ లోన్లను నిరుపేదలకు అందిన రోజే పేదరిక నిర్మూలన జరుగుతుందని పలువురు విమర్శలు వెల్లువిస్తున్నారు.

మేజర్ పంచాయతీ వేలంపాట - ఆదాయం రూ.92లక్షలు

విశాలాంధ్ర - పుత్తూరు: నారాయణవనం మండల కేంద్రంలోని నారాయణవనం మేజ ర్ పంచాయతీ పరిధిలో డివిజనల్ పంచాయ తీ అధికారి శ్రీకాళహస్తి ఆర్థిక సంవత్సరానికి గుత్తులను బహిరంగ వేలం పాట నిర్వహిం చడం జరిగింది అందులో భాగంగా సంవత్స రానికి బహిరంగ వేలం పాటలు టూరిజం బస్టాండు దినసరి మార్కెట్ ఆటో స్టాండ్ వారం మార్కెట్ శాన్నెస్ట్ 5 రకాల బహిరంగ వేలం పాటలో ఆదాయం 92 లక్షల రూపా యల ఆదాయం వచ్చినట్టు నారాయణవనం ఈవో టిపి షణ్ముగం తెలియజేశారు వారపు సంత వచ్చే వారంలో బహిరంగ వేలంపాట ఉంటదని తెలిపారు సంవత్సరానికి మేదర పంచదాయాన్ని పెంచుతూ ఉన్నామని తెలి పారు స్థానికంగా ఉన్న ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేలం పాటలో గేచుట్టి ప్రకారంగా రుసుము వసూలు చేయాలనిఎ స్తుంది తెలియజేశారు ఎక్కడైనా ఇబ్బంది కలిగితే స్థానికులు కానీ ప్రజలు కానీ వ్యాపారస్తులు కానీ ఫిర్యాదు అందితే అటెండ్ రద్దు చేస్తామని తెలిపారు అన్ని విధాలుగా గెజిట్టు అనుమతితో ఏదేమైనా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర నెట్ కబ్ చైర్మన్ మాజీ ఎంపీపీ గోవిందస్వామి మేజర్ పంచాయతీ సర్పంచ్ శారదమ్మ కుమారుడు దొరై అదే సర్పంచ్ కె ఎస్ రవి ఎంపీటీసీ స్థానికులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులలో
రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి

- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్

విశాలాంధ్ర – తిరుపతి : గ్రామీణ ప్రాంతాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసే క్రమంలో ఉపాధి కూలీలకు అందరికీ పనులు కల్పించి వలసలను నివారించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధ వారం రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం వల్లే గ్రామీణ ప్రాంతాల్లో వలసలు పెరుగు తున్నాయని ఆయన వాపోయారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉపాధి కూలీలకు రోజు కూలి 700 రూపాయలు, 200 రోజుల పని దినాలు కల్పిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఎండాకాలం ప్రారంభమైన సందర్భంగా ఉపాధి హామీ పనుల దగ్గర కూలీలకు మౌలిక సౌకర్యాలు అన్నింటిని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు అడిగిన ప్రతి ఒక్కరికి కల్పించాలని సకాలంలో వేతనాలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ కూలీల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ఉపాధి హామీ పనులలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని రాజకీయ జోక్యం వల్ల పనులు నిలిచిపోతున్నాయని ఆయన ప్రభుత్వానికి సూచించారు . అనంతరం వ్యవసాయ కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లేనందువల్ల డిఆర్ఓకు అందించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రామానాయుడు హేమలత, దాసరి జనార్ధన్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె తులసీ రాజన్, నాయకులు చిన్నం పెంచలయ్య , మహేష్, బాలయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బి నాగభూషణం అంకయ్య ఢిల్లీ, లక్ష్మీ, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ తిరుపతి జిల్లా నూతన సమితి ఎన్నిక

విశాలాంధ్ర – తిరుపతి : గంధమనేని శివయ్య భవన్ బైరాగి పట్టెడ, సిపిఐ కార్యాలయం నందు రెడవ రోజు జరిగిన ఏఐటీ యూసీ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ జిల్లా మహా సభలో పలు తీర్మానాలు వీధి విక్రయదారుల సమస్యలపై చర్చించి తీర్మానించడం జరిగిందని.. జిల్లాలో ఉద్యమ పరిస్థితిపై అంచనాకు రావడం జరిగిందని. రానున్న కాలంలో వీధి వర్తక వ్యాపారులకు అండగా చట్టం అమలు కోసం సంఘ నిర్మాణం కోసం విస్తరణ కోసం ప్రణాళికను రూపొం దించడం జరిగిందని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ ప్రకటించారు.వీధి వ్యాపారుల చట్టాన్ని అమలు చేయాలి, గేట్ వసూళ్ళు పూర్తిగా నిషేధించాలి, వీధి వ్యాపారులకు రక్షణ కల్పించి వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేసి వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి.. నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి. తదితరులు . పరిశీలకులుగా హాజరయ్యారని అనంతరం నూతన సమితి ని ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ తిరుపతి జిల్లా నూతన సమితి–23 మంది తో అందులో 13 మంది ఆఫీస్ బేరర్స్ గా పదిమంది జిల్లా సమితి సభ్యులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ తెలియజేశారు గౌరవ అధ్యక్షులుగా కె. రాధా కృష్ణ – అధ్యక్షులు జనార్ధన్ , ఉపాధ్యక్షులు గా..మునేంద్ర (వెంకటగిరి) ఎన్ శ్యాం కుమార్ (తిరుపతి) టీ వరదరాజన్ (గూడూరు), విజయ్ కుమార్ (తిరుపతి), కో ఆప్షన్ (నాయుడుపేట) ప్రధాన కార్యదర్శిగా సర్దార్ శివకుమార్, సహాయ కార్యదర్శులుగా సుధాకర్ (తిరుపతి), మణి (సూళ్లూరుపేట), ముని చంద్ర(సత్యవేడు), నజీర్ (పుత్తూరు), ముని బాలాజీ (తిరుపతి) కోశాధికారిగా యం. శ్రీనివాసులు కౌన్సిల్ సభ్యులుగా : పెంచలమ్మ, లవకుశ, మురళి, చాంద్ బాషా, గని, నవీన్ కుమార్, ఎస్వీ నరసింహులు, గురవయ్యలను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రాధాకృష్ణ ప్రకటించారు.

శ్రీసిటీలో ముగిసిన జాతీయ భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర –సత్యవేడు: పారిశ్రామిక కార్మికుల భద్రత ఆవశ్యకతను గుర్తిస్తూ, శ్రీసిటీలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకను జరుపుకున్నారు. ఇందులో శ్రీసిటీ ఉద్యోగులు,పరిశ్రమల సిబ్బందితో పాటు సమీప పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.స్థానిక ట్రేడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ భద్రతా జెండాను ఎగురవేసి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉద్యోగులు కార్మికులు,సామాన్య ప్రజలకు భద్రత,ఆరోగ్యం,పర్యావరణంపై అవగాహన కల్పించడమే జాతీయ భద్రతా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు.సుస్థిర అభివృద్ధి సాధనలో భద్రతకు మొదటి స్థానం దక్కుతుందన్న ఆయన,కార్మికులు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడంతో పాటు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని సూచించారు.ఈ ఏడాది జాతీయ భద్రతా మండలి నినాదం 'వికసిత్ భారత్‌కు భద్రత, సంక్షేమం అత్యంత కీలకం' అని తన సందేశంలో పేర్కొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ లక్ష్యానికి అనుగుణంగా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి భాగస్వామ్యులందరూ సహకరించాలని కోరారు. శ్రీసిటీ సెక్యూరిటీ %డ% విజిలెన్స్ సీనియర్ మేనేజర్ వై.రమేష్ విద్యార్థులనుద్దేశించి రోడ్డు భద్రత గురించి ప్రసంగించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు శ్రీసిటీ అధికారులు సతీష్ కామత్, వై.రమేష్, మహమ్మద్ అలీ బహుమతులు అందచేశారు.వారం రోజుల కార్యక్రమాలను శ్రీసిటీ సేఫ్టీ మేనేజర్ కె.నరేంద్రబాబు పర్యవేక్షించారు.

స్కూళ్లలో తనిఖీలు చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషనర్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ఫుడ్ కమిషనర్ విజయ్ ప్రతాప్ రెడ్డి శనివారం రోజున పట్టణంలోని పలు పాఠశాలల్లో అంగనవాడి సెంటర్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అంగన్వాడి స్కూల్ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అందువలన రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పర్యటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలాగా చర్యలు చేపడుతున్నామన్నారు విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థుల ఇష్టం ప్రకారం వారు కోరే మెనూని తయారు చేయించడం జరుగుతుందన్నారు విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుతున్నామన్నారు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లేకుండా భోజనం వడ్డిస్తే అటువంటి వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నామన్నారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు 28,591 మంది హాజరు



విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయని, బుధవారం రోజున జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 28,591 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐ ఓ జీ.వి. ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 14 వొకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంగ్లీష్ పేపర్– పరీక్ష జరిగిందని ఈ పరీక్షకు జనరల్ 28,101 మంది, ఒకేషనల్లో 1,030 మంది కలిపి మొత్తం 29,131 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 510, ఒకేషనల్లో 30 మంది, మొత్తం540 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు.

ఎకో సెన్సిటివ్‌జోన్ కొరకు మాస్టర్‌ప్లాన్ సిద్ధంచేయాలి

- నేలపట్టు పక్షుల కేంద్రం చుట్టూ 2 కి.మీ విస్తీర్ణం ఎకో సెన్సిటివ్‌జోన్

- జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం నందు ఎకో సెన్సిటివ్ జోన్ కొరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సూళ్ళురుపేట డివిజన్ డిఎఫ్ఓ వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ అధికారి హారిక తో కలిసి నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం నందు ఎకో సెన్సిటివ్ జోన్ కొరకు మాస్టర్ ప్లాన్ తయారి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని దొరవారి సత్రం మండలం లోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం నుండి 2 కి.మీ మేర విస్తీర్ణాన్ని ఎకో సెన్సిటివ్ జోన్ గా ప్రభుత్వం గుర్తించిన ప్రాంతమని తెలిపారు. పర్యావరణంతో పాటు టూరిజం కార్యక్రమాలు స్థానికంగా చేపట్టే వ్యవసాయ, ఉద్యానవనం, మత్స్య శాఖ మొదలగు కార్యక్రమాలకు సంబంధించి రెగ్యులేషన్ అదేవిధంగా ఆ ప్రాంతంలో చేయవలసిన నిషేదిత చర్యలు, ప్రోత్సహించదగిన చర్యలు, మైనింగ్ లాంటి నిషేదిత కార్యక్రమాలు మొదలగు వాటి మీద ఈ సమావేశంలో చర్చించి పలు సూచనలు చేసారు. అక్కరపాకు, మైలంగం, ముచ్చల గుంట, నెలబల్లి, నెల్లూరు పల్లి, వెంగమాంబ పురం, ఏకొల్లు, నేలపట్టు తదితర రెవెన్యూ గ్రామాల పరిధిలో ఎకో జోన్ ఉందన్నారు. సంబంధిత అధికారులు ఆయా ప్రాంతాల్లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు, జీవనశైలి, కార్యకలాపాలు వంటి వాటితో సైంటిఫిక్ మ్యాప్ లను త్వరిత గతిన సమర్పించాలని ఆదేశించారు. ఎకో సెన్సిటివ్ జోన్ జిల్లాలో నోటిఫై అయిందని, దాని ప్రకారం జోనల్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జోన్ పరిధిలో ఉన్న టూరిజం, మత్స్యరంగం, వాటి అనుబంధ పరిశ్రమలు, డ్రైన్లు, రోడ్లు, కాల్వలు, వ్యవసాయం, ఉద్యాన పంటలు ద్వారా ప్రస్తుతం పొందుతున్న జీవనోపాధుల ఆధారంగా ముసాయిదాను తయారు చేయవలసి ఉంటుందని తెలిపారు. సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలెప్మెంట్ ఆధ్వర్యంలో ఎకో సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నారని దీనిలో సంబంధిత శాఖల అధికారులందరూ భాగస్వాములు కావాలన్నారు. జోన్ పరిధిలో మైనింగ్, కొత్త పరిశ్రమలు, శాశ్వత నిర్మాణాలు మొదలగునవి నిషిద్ధం అని ఏవైనా పరిశ్రమలు కొత్తగా నెలకొల్పాలంటే పూర్తిస్థాయి అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. డిఎఫ్ఓ వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ అధికారి నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం నందు ఎకో సెన్సిటివ్ జోనల్ కొరకు మాస్టర్ ప్లాన్ తయారి ఆవశ్యకత ను సంబందిత అధికారులకు తెలియజేసారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎఫ్ఓ నాగభుషణ్, సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలెప్మెంట్ రీజనల్ డైరెక్టర్ జయచంద్ర, సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ డెవలెప్మెంట్ ప్రోగ్రాం డైరెక్టర్ టి.ఆర్.వినోద్, ఎఫ్ఆర్ఓ సౌజన్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరథ రామి రెడ్డి, డీఆర్డీఏ పీడీ శోభన్ బాబు, దొరవారి సత్రం మండలం తాసిల్దార్ శైలా కుమార్, సంబందిత శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.